క్లుప్తంగా

నేడు వాహనాల వేలం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నేడు మంగళవారం 17వ తేదీ ఉదయం 11 గంటలకు భూపాలపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 50 శాతం ఈఎండీ రూపంలో కార్యాలయంలో డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వాహనాలను కొనుగోలు చేసిన వారు జీఎస్టీ అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా పూర్ణచందర్‌రావు



చిట్యాల: చిట్యాల ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా పూర్ణచందర్‌రావును నియమిస్తూ కలెక్టర్ భవేష్‌మిశ్రా ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ రామయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా కొనసాగిన సమయంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఆరు నెలల పాటు విధుల నుంచి తొలగించారని, మళ్లీ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

ప్రభుత్వభూమిని కాపాడాలని వినతి



భూపాలపల్లి అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్‌గడ్డ సమీపంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ నాయకులు సోమవారం తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కర్ణాకర్ మాట్లాడుతూ 363/1 సర్వే నంబర్‌లోని ఐదెకరాల భూమిని కొంతమంది ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారనానరు. ప్రభుత్వ భూమిని కాపాడి అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరారు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి నిరుపేదలకు న్యాయంచేసి అనర్హులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, అఖిల్, రమేష్, తిలక్, అజయ్, రుపేష్, అజయ్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

మొగుళ్లపల్లి: మత్స్యపారిశ్రామిక సహకార సంఘం మొగుళ్లపల్లి గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఎన్ శ్రీనివాస్‌రావు తెలిపారు. అధ్యక్షుడిగా రాయిశెట్టి రమేష్, ఉపాధ్యక్షుడిగా దేవునూరి సాంబయ్య, కార్యదర్శిగా చెక్క సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా నీరటి మహేందర్, వనం తిరుపతి, బోళ్ల సాంబమూర్తి, చెక్క బాపురావు, దేవునూరి కుమారస్వామి,దేవునూరి నరేష్‌లను ఎన్నికైనట్లు వెల్లడించారు.

ఆర్థిక సాయం

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన గంగాధర రాజు ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మృతుడి చిన్ననాటి మిత్రులు పరామర్శించి రూ.17,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెరుమాండ్ల రాజు, బుర్ర సాంబశివుడు, బైరం రామకృష్ణ, బుర్ర నాగరాజు, తాటిపల్లి శ్రీనివాస్, మహేందర్, రాజు, ఎండీ సాజిద్, వెల్దండి సత్యం, ఉయ్యాల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సముచిత స్థానం కల్పించాలి

మల్హర్: కాళేశ్వర దేవస్థానం కమిటీలో జిల్లా దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాలని జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణగౌడ్ ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ దివ్యాంగులకు అన్ని విధాల సముచిత స్థానం కల్పిస్తామని పలు సందర్భాల్లో ప్రకటనలు చేసినట్లు గుర్తు చేశారు. ఈమేరకు కాళేశ్వర దేవస్థానంలో దివ్యాంగులకు కమిటీ మెంబర్‌గా అవకాశం కల్పించాలని కోరారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు.

దుస్తుల పంపిణీ



చిట్యాల: మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి ఇన్‌చార్జ్ సర్పంచ్ ఆకుల రవీందర్ ఆదివారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, వార్డు మెంబర్లు బుర్ర మౌనిక, వెంకటేష్, సరిగొమ్ముల లక్ష్మి, సిబ్బంది రాజయ్య, నర్సయ్య, మొగిలి, రవి, శోభ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

గోదారంగనాథుల కల్యాణం



కోటంచలో గోదారంగనాథుల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని కోటంచ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం కొనసాగిన గోదాదేవిరంగనాథుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గండ్ర జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కోటంచ ఆలయంలో ప్రతీ నెలలో వచ్చే స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా సోమవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అభిషేకంతో ప్రారంభమై, సుదర్శన నారసింహ హోమాన్ని కొనసాగించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని వేదమంత్రోచ్చరణల నడుమ నిర్వహించారు. ఆలయ ఈఓ బిల్ల శ్రీనివాస్, చైర్మన్ మాదాడి అనితకర్నాకర్‌రెడ్డి, సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, ఎంపీటీసీ ఎర్రబెల్లి రవీందర్‌రావు, ఆలయ డైరెక్టర్లు పోగు సుమన్ ఉన్నారు.

టేకుమట్ల: మండలంలోని ఆశిరెడ్డిపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం గోదాదేవిరంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు ఘనంగా నిర్వహించారు. అనంతరం భజన పాటలతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వెలిశెట్టి స్వర్ణలతసురేష్, ఆలయ ధర్మకర్తలు సరోత్తంరెడ్డి, కట్కం విద్యాసాగర్, దొడ్డ మల్లికార్జున్, లింగారెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.



కోటంచలో నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణం



టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లిలో..

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



వివరాలను సేకరిస్తున్న సామ్యూల్

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని కోటంచ, లింగాల అంగన్‌వాడీ కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి సామ్యూల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోటంచ అంగన్‌వాడీ కేంద్రం(1)లో టీచర్, లింగాలలో ముగ్గురు ఆయాలు విధులకు గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌తో ఫోన్‌లో మాట్లాడి విధులకు గైర్హాజరైన వారి ఒక రోజు వేతనాన్ని నిలిపి వేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ సురేందర్, సర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్లు ఉన్నారు.

కోటి సంతకాల సేకరణ



సంతకాల సేకరణలో పాల్గొన్న నాయకులు

మొగుళ్లపల్లి: మండలంలోని పెద్దకోమటిపల్లి గ్రామంలో విశారదన్ మహారాజ్ చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం దళిత శక్తి పోగ్రాం ఆధ్వర్యంలో సోమవారం చేపట్టారు. గ్రామంలోని అన్నివర్గాల ప్రజలు పాల్గొని సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద రమేష్ మహారాజ్, మండల అధ్యక్షుడు జన్నే లక్ష్మణ్ మహారాజ్, మండల ప్రధాన కార్యదర్శి దూడపాక రాజు మహారాజ్, దూడపాక శ్రీకృష్ణ మహారాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’పై కళాజాతా



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

మహదేవపూర్: మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంపై సోమవారం జానపద కార్యక్రమం నిర్వహించారు. కళాకారులు బల్లి సురేందర్ బృందం కళాజాతా ప్రదర్శనలు, పాటలతో రూపంలో అవగాహన కల్పించారు. రేపటి నుంచి తెలంగాణ కంటి వెలుగు రెండో విడత ప్రారంభం కానున్నట్లు తెలిపారు. గ్రామంలో 38 రోజుల పాటు జరిగే ఐ స్క్రీనింగ్ మెడికల్ క్యాంపులను ప్రజలుగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, వార్డు సభ్యులు ఉస్మాన్ ఖాన్, నాయకులు కారెంగుల బాపురావు, గడ్డం స్వామి, అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2008–2009 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఉపాధ్యాయులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుపతాచార్యులు, తిరుపతి, అక్బర్, శోభ, రఫీ, నరసింహచారి, వీరన్న, శ్రీనివాస్, సుజాత, పూర్వ విద్యార్థులు మహేష్, నాగరాజు, హరీష్,రాజు, కోండల్ రెడ్డి, లావణ్య, అపర్ణ, గీత, రవళి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



వస్తువులు అందిస్తున్న నాయకులు

టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన ఎలవేని చంద్రు ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబాన్ని తాపీమేస్త్రీల సంఘం నాయకులు సోమవారం పరామర్శించారు. నిత్యావసర సరులు, సుమారు రూ.10వేల విలువ చేసే గృహోపకరణాలను అందించారు. తాపీమేస్త్రీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు స్వామి, కట్ల సురేష్, మండల అధ్యక్షుడు రాంచందర్, రామకిష్టాపూర్(టీ) అధ్యక్షుడు ఎండీ రబ్బాని, కట్ల శ్రీను, తిరుపతి, రాజేందర్, శ్రీను, రంజిత్, రాజేందర్, మొగిళి, మల్లయ్య, నితిన్, సురేష్, యోగి, రంజిత్, స్వామి, రఫి, మహేష్, రాజు, రవి పాల్గొన్నారు. మండలంలోని ఎంపీటీసీలు ఎలవేని చంద్రు కుటుంబానికి ఆసరాగా సోమవారం రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, గందం వజ్రసారయ్య, పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, ఏనుగు లచ్చిరెడ్డి, ఆది రఘు ఉన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: వడ్డెరలను బీసీల నుంచి ఎస్టీ జాబితాలోకి మార్చాలని జిల్లా తెలంగాణ వడ్డెర సంఘం అధ్యక్షుడు బత్తుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ... జిల్లా సంఘం ఆధ్వర్యంలో భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఎగ్బాల్‌లకు వినతి పత్రాలు అందజేశారు. వడ్డెరలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. జనాభా ప్రతిపాదికన రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, మండల అధ్యక్షుడు మిరియాల మల్లయ్య, నాయకులు రాజయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ సమీపంలో దహన సంస్కారాలు చేయొద్దు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గణపురం: మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్, కస్తూరిబా పాఠశాలల సమీపంలోని గణపసముద్రం చెరువు శిఖంలో దహన సంస్కారాలను చేయొద్దని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ శ్రీనివాస్‌కు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్ మాట్లాడుతూ.. మండలకేంద్రంలోని కోటగుళ్ల సమీపంలో దాతల సహాయంతో 3 ఎకారల భూమిని కొనుగోలు చేసి సుమారు రూ.15 లక్షలతో స్మశాన వాటికను నిర్మించినట్లు తెలిపారు.అక్కడ దహన సంస్కారాలు చేయకుండా మోడల్ స్కూల్, కస్తూరిబబాగాంధీ, బీసీ హాస్టల్ నిర్వహిస్తున్న సమీపంలో చేయడంతో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. అంతేకాకుండా గణపురం-గాంధీనగర్ ప్రధాన రహదారిలో గణపసముద్రం కట్ట వద్ద దహన సంస్కారాలు చేపడుతన్నారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మశాన వాటికలోనే నిర్వహించేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, మండల నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, స్థానిక వార్డు సభ్యులు మామిండ్ల మల్లేష్, గంధం ఓదాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు



తాడిచర్లలో ముగ్గు వేస్తున్న మహిళలు



టేకుమట్ల: ముగ్గు వేస్తున్న యువతి

మొగుళ్లపల్లి: మండలంలోని ప్రజలు సంక్రాంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆడపడుచులు వేసిన రంగవల్లులతో భూమి తల్లి పులకించి పోయింది. పండుగ సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బసవన్నాల ఆటలతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. వివిధ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొని ముగ్గులను వేశారు.

మల్హర్: సంక్రాంతి, కనుమ పర్వదినాన్ని పురస్కరించుకోని మండలంలోని ఆడపచులు ఇళ్ల ముందు రంగులతో ముగులు వేసి వాకిళ్లను అందంగా అలంకరించారు. ఆయా గ్రామాల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా నోములు నోచుకున్నారు. యువకులు, పిల్లలు ఆనందంగా పతంగులు ఎగరవేశారు. అలాగే భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి పర్వదిన వేడుకల ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి, పిండి వంటలు చేశారు.

కాటారం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజలు ఆదివారం సంక్రాంతి, సోమవారం కనుమ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇంటింటా తిరిగి నోములు ఇచ్చి పుచ్చుకున్నారు. చిన్నారులు పతంగులు ఎగరవేసి ఆహ్లాదంగా గడిపారు. మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంతో పాటు శ్రీ ఆనందధర్మ శాస్త అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి అయ్యప్ప మాలాధారణ భక్తులు మకర జ్యోతి కార్యక్రమం, పదునెట్టాంబడి మెట్లపై దీపాలు వెలిగించారు.

మహిళా కార్మికులకు వాయినాలు



వాయినాలు అందజేస్తున్న మాధవి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గ్రామ పంచాయతీ మహిళ పారిశుద్ధ్య కార్మికులకు మాజీ సర్పంచ్ మెంగాని మాధవి కనుమ పండుగ సందర్భంగా నోములు ఇచ్చి వాయినాలను అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులకు సంతోషం వ్యక్తం చేశారు.

వాహన తనిఖీ



వాహనం తనిఖీ చేస్తున్న పోలీసులు

మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి, డొబ్బలపాడ్, నిమ్మగూడెం వెళ్లే ప్రధాన రహదారుల్లో పోలీసులు సోమవారం వాహనాలు తనిఖీ చేశారు. వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మోహన్‌రెడ్డి, కానిస్టేబుల్ మాళిక్, సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు ఉన్నారు.

కోడిపందేల రాయుళ్లపై కేసు

పలిమెల: కోడిపందేలు నిర్వహిస్తున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పంకేనలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తున్నారని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.1080, రెండు పందెం కోళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వారిలో ముగ్గురు పంకేన గ్రామానికి చెందిన వారు కాగా, మరో ముగ్గురు లెంకలగడ్డకు చెందిన వారుగా గుర్తించినట్లు వెల్లడించారు. మండలంలోని కోడి పందేలు, పేకాట, తదితర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

మహదేవపూర్: మండలంలోని ఎనకపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో కోళ్లపందెల స్థావరంపై పోలీసుల దాడులు నిర్వహించారు. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎనకపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో కోళ్ల పందేలు ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2500 నగదు, 4 పందెం కోళ్లు, 2 కత్తులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

108 వాహనంలో ప్రసవం



మహాముత్తారం: మండలంలోని కోనంపేట గ్రామానికి చెందిన గావిడి నవ్య అనే మహిళా పురిటినొప్పులతో సోమవారం బాధపడుతున్న క్రమంలో కుటుంబసభ్యులు 108కు సమాచారం అందజేశారు. ఈ క్రమంలో వాహనంలో జిల్లా కేంద్రానికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో నొప్పులు రావడంతో సిబ్బంది వాహనంలో మహిళా ప్రసవించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో మహిళా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డను జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ స్వామి, పైలెట్ శశి ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మల్హర్: నగదు అందజేస్తున్న సునీల్‌రెడ్డి



మహాముత్తారం: బోర్లగూడెంలో..

మల్హర్: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధృడత్వం లభిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వల్లెకుంట అనసూయ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు మండలాల కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సునీల్‌రెడ్డి సోమవారం బహుపతులు ప్రదానం చేశారు. కాటారం జట్టు ప్రథమ స్థానంలో నిలువగా రూ.10వేలు, బొమ్మాపూర్ జట్టు ద్వితీయ స్థానంలో నిలువగా రూ.5వేల నగదును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు మల్క మోహన్‌రావు, పిలుమారి సంపత్, కొయల్కార్ నిరంజన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీధర్, కిషాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆజ్మీర నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు ఇండ్ల అశోక్, పుసాల రాజేందర్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ మహేందర్ ఉన్నారు.

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామస్తుల ఆధ్వర్యంలో షెటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ సోమవారం ముగియడంతో క్రీడాకారులకు బీఆర్ఎస్ నాయకులు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.2016, ద్వితియ బహుతితో పాటు షీల్డ్‌లును అందజేశారు. కొండాల్ రెడ్డి, ముదురుకోళ్ల రవి, భూక్యా రాజేందర్, సురేష్, రవి, రఘువీర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

మండలంలోని పెగడపల్లి గ్రామంలో సోమవారం పుట్టలింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ క్రీడలను సర్పంచ్ వినోద జగపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైపాల్‌నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు రామగిరి దుర్గయ్య, ఎంపీటీసీ వసంత రూపానాయక్, జగపతినాయక్, గంట కొండాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సోదరుడి అస్థికలు నిమజ్జనం చేసిన ఓబీసీ చైర్మన్



అస్థికల పూజలో పాల్గొన్న గంగారామ్ ఆహిర్

కాళేశ్వరం: మాజీ కేంద్ర హోంశాఖ మంత్రి, ప్రస్తుత నేషనల్ ఓబీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారామ్ ఆహిర్ సోదరుడు ఇటీవల మృతి చెందాడు. దీంతో సోమవారం ఆయన తన సోదరుని అస్థికలను తీసుకొని కుమారులతో కలిసి కాళేశ్వరంలోని త్రివేణి సంగమ గోదావరిలో కలిపేందుకు వచ్చారు. గోదావరి వద్ద అస్తికలకు పురోహితులు శ్రాద్ధకర్మ పూజలు నిర్వహించారు. అనంతరం త్రివేణి సంగమ గోదావరిలో అస్తికలను నిమజ్జనం చేశారు. ఆయన వెంట సిరొంచ బీజేపీ నాయకులు సత్యనారాయణ, సీఐ కిరణ్, ఎస్సై లక్ష్మణ్‌రావులు బందోబస్తు నిర్వహించారు.